రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి తన అమ్మ మ్మ-తాతయ్య జ్ఞాపకార్థం నిర్మించిన పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రామడుగు సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటే శ్వర్‌రావు, బీఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గ నాయకులు

ఇళ్ల స్థలాలపై ఆంక్షలు తొలగించాలి

నిరసన చేస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల బైక్ ర్యాలీ, ధర్నా

కొత్తపల్లి, సెప్టెంబర్ 26 : జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం జర్నలిస్టులు బైక్ ర్యాలీ తీసి, ధర్నా చేపట్టారు. మల్కాపూర్ నుంచి చింత కుంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం వెంటనే ఆంక్షలను తొల గించి ఎన్వోసీ ఇప్పించాలంటూ నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు పట్టు కుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మండ లంలోని చింతకుంటతోపాటు మల్కాపూ ర్‌లో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించి పట్టాలు ఇవ్వగా, ప్రస్తుత ప్రభుత్వం 9 నెలలుగా వాటిపై ఆంక్షలు విధిం చిందని తెలిపారు. ఇళ్ల స్థలాలకు కాంగ్రెస్ సర్కారు ఎన్వోసీ ఇవ్వకపోవడం, ఇల్లు నిర్మిం చేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో జర్నలి స్టులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇచ్చిన పట్టాలకు ఎన్వోసీ, ఇండ్లు నిర్మించు కునేందుకు తగిన అనుమతులు ఇచ్చేలా జిల్లా మంత్రులు, జిల్లా అధికార యంత్రాం గం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ నిరస నలో పలువురు ఫోటో, వీడియో జర్నలి స్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ స్క్రీనింగ్ చేయించుకోవాలి

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 26 : సుఖ వ్యాధులతో బాధపడే ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ స్క్రీనింగ్ చేయించుకోవాలని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఏరియా దవాఖానలోని ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, సుఖవ్యాధులపై అవగాహన ర్యాలీ తీశారు. ఏరియా దవాఖాన నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నర్సింగ్, ల్యాబ్ స్టూడెంట్స్‌తో ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేస్తూ, పాటలతో అవగాహన కల్పించారు. కరపత్రాలు, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీతో బాధపడే ప్రతి ఒక్కరూ విధిగా ఏఆర్ టీ మందులు వాడాలని, హుజూరాబాద్ ఏరియా దవాఖానలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్‌రావు, డాక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఐసీటీసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఐసీటీసీ కౌన్సిలర్ బీ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక స్వావలంబన శిక్షణ ఇస్తాం

తిమ్మాపూర్, సెప్టెంబర్26: మహిళలు స్వతంత్రంగా ఆర్థిక స్వావలంబన పెంపొందించుకునే శిక్షణలను మహిళా ప్రాంగణం ద్వారా అందిస్తామని మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి తెలిపారు. ఎల్ఎండీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విశాల విస్తీర్ణంలో ఉన్న మహిళా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి మహిళలు ఉపాధి శిక్ష ణలు పొందేలా మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమ లయే పథకాల లబ్ధి కోసం శిక్షణలను అందిస్తామన్నారు. మహిళాభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్ మొక్కల నాటారు. కార్య క్రమంలో ప్రాంగణం మేనేజర్ జయశ్రీ, అధికారులు, నాయకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

జమ్మికుంటలో స్వచ్ఛతా హీ సేవ ..

గన్నేరువరం/జమ్మికుంట/హుజూరాబాద్ టౌన్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్యలు హెల్త్ క్యాంపును ప్రారంభించారు. మున్సి పల్ పారిశుధ్య, నీటి సరఫరా కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి వైద్య సిబ్బంది బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వార్డు సభ్యులు, కార్యాలయ మేనేజర్ ఆర్ భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం కిషన్ రావు పాల్గొన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరి ధిలోని పలు వార్డుల్లో ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసు లకు పరిసరాల శుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వలం టీర్లు ర్యాలీ తీశారు. వైస్ ప్రిన్సిపాల్ ఓదెలుకుమార్, అధ్యాపకులు ఉన్నారు. గన్నేరువరం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఎంపీవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీవో

పెయింటింగ్స్‌ను పరిశీలిస్తున్న సీడీపీవో కస్తూరి

రామడుగు, సెప్టెంబర్ 26 : మండలంలోని వన్నారం ప్రాథ మికోన్నత పాఠశాల ప్రాంగణం లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురు వారం గంగాధర చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్(సీడీ పీవో), ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణితో కలిసి సందర్శిం చారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు.. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో వేస్తున్న వాల్ పెయింటింగ్స్‌ను వారు పరిశీ లించారు. చిన్నారుల్లో విద్యపై అవగాహనతో పాటు తెలంగాణ గ్రామీణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను క్షేత్రస్థాయి నుంచే తెలుసుకునేలా అంగన్‌వాడీ కేంద్రంలో గోడలపై చక్కటి చిత్రాలను వేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలిం తలు, చిన్నారులకు అందించే పోషకాహారంపై విచారించారు. రికార్డులను పరిశీలించి చిన్నా రుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, అచ్చమ్మ ఉన్నారు.

విద్యుత్ లైన్ ఏర్పాటుకు పరిశీలన

శంకరపట్నం, సెప్టెంబర్ 26: మండలం లోని కన్నాపూర్ గ్రామంలో ఎన్పీడీసీఎల్ అధికారులు కొత్తగా విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం పరిశీలన చేశారు. ఏఈ రావుల సంప త్‌రెడ్డితో కలిసి డీఈ లక్ష్మారెడ్డి, ఏడీ శ్రీని వాస్ లైన్ వేసే పరిసరాలను పరిశీలించారు. ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన ఓ రైస్‌మి ల్లుకు అధికారులు మిల్లుకు విద్యుత్ లైన్ వేస్తుండగా, ఇండ్ల మధ్య నుంచి లైన్ వేయ వద్దని ఇటీవల గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న ఎన్పీడీసీ ఎల్ అధికారులు గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

ఆర్థిక సాయం అందజేత..

చొప్పదండి,సెప్టెంబర్26: పట్టణ పరిధి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో నివాసముంటున్న బుర్ర రాజు (35) ఇటీ వల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త తూడి లచ్చన్న రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశాడు.

తహసీల్దార్‌కు సన్మానం

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 26 : కరీం నగర్ రూరల్ నాయబ్ తహసీల్దార్‌గా బాధ్య తలు తీసుకున్న టీ విశాలిని గురువారం కరీంనగర్ మండల రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు తాడిపూర్ణ చందర్‌రావు, గంట శంకరయ్య, ప్రతిని ధులు మనీందర్, బల్మూరి జగన్ మోహన్ రావు, కాశెట్టి దామోదర్, అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు

చొప్పదండి, సెప్టెంబర్ 26 : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆంటీ నార్కోటిక్ బ్యూరో ఏసీపీ ఉపేందర్ సూచిం చారు. గురువారం రుక్మాపూర్ సైనిక్ పాఠ శాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ కృష్ణమూర్తి సీఐ ప్రకాశ్ గౌడ్ , సైనిక్ స్కూల్ డైరెక్టర్ కోలేకేసీ రెడ్డి, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఎస్ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.

భాషాసామర్థ్యాలు పెంపొందించాలి

సైదాపూర్, సెప్టెంబర్26: పాఠశాలల్లో భాషాసామర్థ్యాలు పెంపొందించాలని జిల్లా విద్యా ధికారి జనార్ధన్‌రావు అన్నారు. మండలకేం ద్రంలోని ఎంఆర్సీ కేంద్రంలో ప్రదానోపా ధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ అచీవ్‌మెంట్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని కోరారు, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం అమలు చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయు లకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్ర మంలో మండల విద్యాధికారి కె శ్రీనివాస్ రెడ్డి, నోడల్ అధికారి కట్టా రవీంద్రచారి, కాంప్లెక్స్ హెచ్ఎంలు ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనా రాయణ, శ్రీనివాస్ తదితత రులు ఉన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తి

- ఊరూరా చాకలి ఐలమ్మ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు

కార్పొరేషన్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు

చొప్పదండి: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, నాయకులు

గన్నేరువరం/కమాన్‌చౌరస్తా/రాంనగర్ /జమ్మి కుంట/ఇల్లంకుంట /సైదాపూర్/వీణవంక / హు జూరా బాద్ రూరల్ /హుజూరాబాద్ టౌన్/రామడుగు/ గంగా ధర్/చొప్పదండి /చిగురుమామిడి/ తెలంగాణ చౌక్ /తిమ్మాపూర్ రూరల్ /కలెక్టరేట్, సెప్టెంబర్ 26 : తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐల మ్మది కీలకపాత్ర అని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ స మావేశ హాల్‌లో నిర్వహించిన ఐలమ్మ 129వ జయంతిలో పాల్గొని మాట్లాడారు. తెలం గాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధు రాలు అని కొనియాడారు. అం తకు ముందు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు కలె క్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మేయర్ యాదగిరి సునీల్‌రావు..

కార్పొరేషన్ : చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు చైతన్యవంతం కావాలని, అవినీతి అన్యా యాలపై పోరాడాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు. ఐలమ్మ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ చాకలి ఐలమ్మ పోరాట జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. రజాకార్లు, భూ పెత్తందారులపై పోరా టం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. కార్పోరే టర్లు యాదయ్య, రవి, నాయకులు సుధగోని కృష్ణగౌడ్, అశోక్, సంపత్, రజక సంఘ నాయకులు శ్రీనివాస్, ప్ర శాంత్, సంపత్, రాజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు. తిమ్మా పూర్ రూరల్ మండలంలోని మన్నెంపల్లిలో రజక సంఘ అధ్యక్షుడు పీ సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. రవి, సానగొండ సది, కనుకయ్య, నర్సింహస్వామి, సమ్మయ్య, అచ్చయ్య పాల్గొన్నారు. తెలంగాణ చౌక్ కలె క్టర్ సమావేశహాల్‌లో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్, ప్రధానకార్యదర్శి శ్రీధర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం, రాకేశ్ పాల్గొన్నారు. శంకరపట్నం చాకలి ఐలమ్మ పోరాట పంథా స్ఫూర్తిదాయకమని ఎస్ఐ రవి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. రజక సంఘం ఆధ్వ ర్యంలో చాకలి ఐల మ్మ జయంతి ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహిపాల్, అనిల్, బసవయ్య, రజక సంఘం మండలా ధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి క్రాంతి, కోశాధికారి శ్రీనివాస్, కుల సంఘ నాయకులు కనుకయ్య, సంతోష్, వెంకటేశ్, సదానందం, సంపత్, తిరుపతి, సాయిలు, వెంక టేశం, బుచ్చయ్య, పలు పార్టీల, కుల, ప్రజా సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలోని రేకొండలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సం ఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అజయ్ కుమార్, రజక సంఘ నాయకులు అనిల్ కుమార్, సదానందం శ్రీనివాస్ పాల్గొన్నారు. చొప్ప దండి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతిలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ హాజరయ్యారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మహేశ్ పాల్గొన్నారు. గంగా ధర్ మండలంలోని మధురానగర్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశం కర్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి, మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీలతామధుసూదన్, మాజీ సర్పంచులు ఈశ్వ రయ్య, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, వేముల అంజి, శంకరయ్య, ముక్కెర మల్లేశం, శ్రీమల్ల మేఘరాజు, నజీర్, సురేందర్, పంజాల ఆంజనేయులు, నాయకులు దోమకొండ మల్లయ్య, తూం మల్లారెడ్డి, సముద్రాల అజేయ్, మామిడిపెల్లి అఖిల్ పాల్గొన్నారు. రామడుగు: మండలంలో వెలిచాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఎంపీడీవో రాజేశ్వరి, కొక్కెరకుంట విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతి, నాయకులు వీర్ల నర్సింగరావు, కాడె శంకర్, శుకోద్దీన్, కృష్ణ ఉన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మాట్లాడారు. భావితరాలకు వీరనారి చాకలి ఐలమ్మ ఆదర్శమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నిర్మలాశ్రీని వాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయికృష్ణ, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, నాయకులు రాంశర్ గౌడ్, శంకర్, బాలరాజు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రత్నం, సదానందం, వెంకటస్వామి, మహేశ్, సుమన్, శ్రీధర్ గౌడ్, రాజు, రాజమౌళి, శ్రీనివాస్, సందీప్ పాల్గొన్నారు. హుజూరాబాద్ రూరల్ మండలంలోని సింగాపూర్‌లోని వీఎస్ ఆర్ డిగ్రీ కళాశాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనిగారపు రజిత పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, కో-ఆర్డినేటర్స్ పోతిరెడ్డి హరీశ్, అధ్యాపకులు తాళ్లపల్లి అజయ్, కోమల, శారధ, గణేశ్, సతీశ్, మహేశ్ ఉన్నారు. వీణవంక మండలంలోని చల్లూరులో చాకలి ఐలమ్మ జయంతి నిర్వ హించారు. రజక సంఘం గ్రామ అధ్యక్షుడు పొన్నాల సద య్య, ఉపాధ్యక్షుడు సమ్మయ్య, గౌరవాధ్యక్షుడు సొల్లేటి సమ్మయ్య, కమిటీ సభ్యులు, సంఘ నాయకులు, ప్రజాప్ర తినిధులు, రజక సంఘం యూత్ సభ్యులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ జయంతిని రజక సంగం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. రజక సంఘం మండలాధ్యక్షుడు పున్నం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మునిగంటి సమ్మయ్య, నాయకులు పున్నం రామ్మూర్తి, మునిగంటి వెంకటేశ్, మునిగంటి సంతోష్, మునిగంటి రాజకొరయ్య, గోపిరాజు అయి లయ్య, కాసరాజు సురేశ్, రాజు తదితరులు ఉన్నారు. ఇల్లంకుంట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ రజకసంఘం మండలాధ్యక్షులు ఎల్లయ్య, గ్రామ అధ్యక్షులు పరశురాం, నాయకులు కొంరెల్లి, శ్రీరాం, జవ్వాడి కుమార్, దిలీప్ రెడ్డి,సురేందర్‌రెడ్డి, తిరుపతి, విక్రమ్, సంపత్, అశోక్, రాజ బాబు,సాయిరెడ్డి ఉన్నారు. జమ్మికుంట మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. రాంన గర్ కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, సీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జైకుమార్, ఆర్ఐలు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కమాన్‌చౌరస్తా జిల్లా కేంద్రంలోని 8వ డివిజన్ అల్గునూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. అధ్యక్షుడు సత్తయ్య, నాయకులు మల్లేశం, అరవింద్, రాజయ్య, కొమురయ్య, ప్రశాంత్, హరీశ్ పాల్గొన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వ ర్యంలో జయంతి నిర్వహించారు. తహసీల్దార్ నరేందర్, లక్ష్మణ్, సుధాకర్, అనిల్, చంద్రారెడ్డి, కాంతాలా అంజి రెడ్డి, పుల్లెల జగన్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

గంగాధర, సెప్టెంబర్ 26 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు గురు వారం బోయినపల్లి మండలం కొదురుపాకలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులతో కేటీఆర్ ఆప్యాయంగా పలకరించి మాట్లాడినట్లు నాయ కులు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి , మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీల తమధుసూదన్, మాజీ సర్పంచులు మహేశుని ఈశ్వ రయ్య, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, వేముల అంజి, ఆకుల శంకరయ్య, ముక్కెర మల్లేశం, శ్రీమల్ల మేఘరాజు, ఎండీ నజీర్, రామిడి సురేందర్, పంజాల ఆంజనేయులు, నాయకులు దోమకొండ మల్లయ్య, తూం మల్లారెడ్డి, సముద్రాల అజేయ్, మామి డిపెల్లి అఖిల్ ఉన్నారు.

రేకొండలో ఒకరి డెంగీ

చిగురుమామిడి, సెప్టెంబర్ 26: మండ లంలోని రేకొండ గ్రామంలో అరిగేల ఐల య్య డెంగీతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆరు రోజుల క్రితం జ్వరం రాగా, తగ్గముఖం పట్టకపోవ డంతో, రక్త పరీక్షలు చేయించుకోగా డెంగీగా నిర్ధారణ అయింది. వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రక్తక ణాలు తక్కువగా ఉన్నాయని, ఆరోగ్యం నిల కడగా ఉందని ఐలయ్య కుమారుడు అరిగేల రమేశ్ తెలిపారు.

కొండాపూర్‌లో మహిళకు..

గన్నేరువరం: మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ కు డెంగీ నిర్ధారణ.. కొద్దిరోజులుగా జ్వరం రావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పరీక్షలు నిర్వహించగా, గురు వా రం డెంగీగా వైద్యులు నిర్ధారించారు.

గో అదారిత వ్యవసాయంపై అవగహన

హుజూరాబాద్ రూరల్,సెప్టెంబర్26: మండలంలోని కనుకలగిద్ద గ్రామంలోని రైతు వేదికలో గురువారం గోఆధారిత సేం ద్రియ వ్యవసాయంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోసంరక్షక్ సేవా సమితి ప్రతినిధి వుట్కూరి రాదాక్రిష్ణ రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గోవుల యొక్క విశిష్టత తెలి యజేస్తూ గోవు ఆధారిత వ్యవసాయం వల్ల గోవుల సంతతి పెరగటంతో పాటు నేల ఆరోగ్యం, పంట ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో .భూమి రెడ్డి, కేవీకే సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్, హుజూరాబాద్ ఆత్మ చైర్మన్ కంక ణాల రమేశ్ రెడ్డి, ఏఈవో నిఖిల్ కుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు

చొప్పదండి, సెప్టెంబర్ 26 : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆంటీ నార్కోటిక్ బ్యూరో ఏసీపీ ఉపేందర్ సూచిం చారు. గురువారం రుక్మాపూర్ సైనిక్ పాఠ శాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ కృష్ణమూర్తి సీఐ ప్రకాశ్ గౌడ్ , సైనిక్ స్కూల్ డైరెక్టర్ కోలేకేసీ రెడ్డి, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఎస్ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీపీఎస్‌వో స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్‌కు ప్రసంస ..

శ్రవణ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

మానకొండూర్, సెప్టెంబర్ 26 : కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్స వాల్లో భాగంగా గురువారం మండల కేంద్రానికి చెందిన ఎన్జీపీఎస్‌వో స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల శ్రవణ్‌కు కలెక్టర్ పమేలా సత్పతి జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. గత 12 ఏళ్లుగా స్వచ్ఛందసంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ఆయన సేవలను గుర్తించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అఫీ సర్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, జాతీయ అవార్డు గ్రహీ తలు కళింగశేఖర్, సత్తివేణి శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల బదిలీలు

కార్పొరేషన్, సెప్టెంబర్ 26: నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్‌పై పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను బదిలీ చేస్తు నగర కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్ గురువారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజాపాలనలో పని చేస్తున్న శ